
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
27 ఆగస్టు 2025
పేజీలు : 08



Follow :

# నేడు కొలువుదీరనున్న గణనాథులు



## వాడవాడలా ముస్తాబైన మండపాలు..

- నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం..
- ఊపందుకోనున్న గణపయ్య పూజలు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేడు గణనాథులు కొలువు ధీరనున్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేశారు. గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. నిర్వాహకులు ఎవరి స్థాయిలో వారు మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు వాడవాడలా బొజ్జ గణపయ్య వెలిసి బుధవారం తొలి పూజలు అందుకోనున్నాడు. శరణు శరణు లంబోదర అంటూ భక్తులు తమ ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శోభాయాత్రలు, ర్యాలీలతో డప్పుచప్పుళ్ల మధ్య వినాయకుడిని తీసుకెళ్లి మండపాల్లో ప్రతిష్ఠించేందుకు సిద్ధమయ్యారు. వినాయక చవితిని పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను నెలకొల్పి, తొమ్మిది రోజులపాటు భక్తులు పూజలు చేయనున్నారు. నేటి నుండి భక్తి గేయాలు, భజనలు, మైకుల మోతలతో గ్రామాలు మారుమ్రోగనున్నాయి. భూపాలపల్లి పట్టణంలో అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వాహకులు పెద్దఎత్తున మండపాల ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండపాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచామృతాభిషేకం నూతన వస్త్రాలంకరణలు చేయనున్నారు. అర్చకుల అధ్వర్యంలో వినాయక వ్రతం నిర్వహిస్తారు.





### భూపాలపల్లిలో మండపాల వద్ద బాంబ్ స్క్వాడ్ తనిఖీలు..

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ముందస్తు భద్రత దృష్ట్యా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో పోలీసులు బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని సుభాష్ కాలనీ అడ్డా గణపతి, దుర్గా మాత నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న మండపం వద్ద భక్తుల భద్రత దృష్ట్యా భూపాలపల్లి పోలీసులు బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.



# మట్టి గణపతులను పూజిద్దాం

- పర్యావరణాన్ని కాపాడుకుందాం....
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 26 (జనంసాక్షి):** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యంతో జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఏవో విశ్వ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్



**కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 ( జనం సాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పెద్దవాగు గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవం జరిగే ప్రాంతంలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం జరిగే ప్రదేశంలో స్థలాన్ని బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే 24 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సకాలంలో వినాయక నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. అందుకోసం ప్రత్యేకంగా క్రేన్లను ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాహసిల్దార్ మధుకర్, ఎంపీడీవో కోట ప్రసాద్ , మున్సిపాలిటీ డి ఈ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంటలో రైతులకు యూరియా కష్టాలు

- వర్షంలో బారులు తీరిన రైతులు
- మూలన పడకేసిన ఎరువుల గోదాం శిలాశాసనం



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్26(జనం సాక్షి):** ములుగు జిల్లా వ్యాప్తం గా యూరియా కోసం రైతులు సూసైటిల ముందు ఎరువు గోదాం ల ముందు రైతులు లైన్లో బారులు తీరి నిలబడుతున్నారు. వర్షాలను సైతం లేక్కచేయకుండా యూరియా కోసం లైన్లో నిలబడుతున్నారు.నాట్లు వేయడం పూర్తి కావడం తో కొందరు రైతులు మొదటి డోస్ యూరియా వేయడం కోసం ఇబ్బందులు పడుతున్నారు.సరైన సమయానికి యూరియా వేయకపోతే వరి సాగు పెరుగదని,కొందరు రైతులు రెండో డోస్ వేయకపోతే వరి పంట నాశనం అవుతుందని తెలిపారు.

నల్లగుంట గ్రామంలో ఉన్న వెంకటాపూర్ సూసేటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శిల శాసనం మూలన పడకేసింది. ప్రతిష్టాపకంగా ఏర్పాటు చేయాల్సిన శిలాశాసనం మూలకు పడకేసిందని రైతులు వాపోయారు.దాని మీద మంత్రులు,అధికారుల పేర్లు, సూసైటి చైర్మన్, డైరెక్టర్ ల పేర్లు రాయబడి ఉండడం జరిగింది.ఇలాంటి శిలా శాసనమును నిరుపయోగంగా మూలకు పడేయడం జరిగింది.దీనిపై అధికారులు స్పందించి వెంటనే శిలా శాసనమును గౌరవప్రదంగా ఉంచాలని రైతులు కోరారు.

### వర్షం లో బారులు తీరిన రైతులు..

నల్లగుంట గ్రామంలో యూరియా కష్టాలు అంత ఇంత కాదు.పొద్దున ఐదు గంటల నుంచి వర్షం పడుతున్న లెక్క చేయకుండా యురియా కోసం లైన్లో నిలబడడం జరిగింది.చదువుకునే విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రులకు ఆసరాగా యురియా బస్తాల కోసం లైన్లో నిలబడాల్సి వచ్చింది. గంపోనిపల్లి గ్రామస్తులు 2కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఐదు గంటల నుంచి లైన్లో నిలబడారు.ఒకరికి రెండు బస్తాలు చొప్పున యురియా బస్తాలు ఇవ్వడం జరిగింది.ఆ గ్రామ రైతు చుక్కా ప్రభాకర్ రెండు బస్తాలు ఇస్తే మాకు సరిపోవు ఇంకా అదనంగా కావాలని అధికారులను కోరడం జరిగింది.గతంలో మిగతా 12లో..

## రెండు ద్విచక్ర వాహనాలు డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు



**చిట్యాల ఆగస్టు 25 (జనంసాక్షి):** మండలంలోని నవాబుపేట మూలమ లుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సం ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మొగుళ్లపల్లి మండలం బంగ్లా పల్లి గ్రామానికి చెందిన ఎండి అంకుష్ , అతని భార్య సలీమా తో కలిసి మొగు లపల్లి నుండి చిట్యాల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నట్లు చెప్పారు. మొగు ళ్లపల్లి మండలం పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గంధం శివకుమార్ తన స్నేహితుడితో కలిసి చిట్యాల నుండి మొగుళ్ళపల్లి వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. కాగా ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన శివకుమార్ ను మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## నాభర్త కు ఆత్మ శాంతి కలగాలి

### అన్నదానం చేసిన భార్య



**నర్సంపేట ఆగస్టు 26 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణం లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రహరీ గోడ ప్రాంతంలో ప్రథమ వర్ధంతి వేడుకలు జరపడం జరిగింది. భార్య మేడిశెట్టి శిరీష మంగళవారం తెలిపారు ఆమె మాట్లాడు తూ నా భర్త గతంలో మరణించి సంవత్సరం కావస్తున్న నా అత్తమామలు నన్ను వారి దరిదాపులోకి రానివ్వక నా భర్త ప్రథమ వర్ధంతి వేడుకను నన్ను నిషేధించడం వల్ల తన ఆత్మ శాంతించాలని రహదారి ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రభావతి ప్రణయ్ సృజన్‌లు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆఫీసులో 'వుమెన్ బ్లూ కోల్ట్'

### కార్యక్రమం ప్రారంభం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతులమీదుగా మహిళా పోలీసు సిబ్బందికి వాహనాలను అందజేశారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా రూపొందించిన 'వుమెన్ బ్లూ కోల్ట్' కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జెండా ఊపి స్కూటీ ర్యాలీని ప్రారంభించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్, కాటారం పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ నుంచి ఎంపికైన మహిళా సిబ్బందికి ఈ స్కూటీలను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ రావు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు

### ఆయా జాగ్రత్తలు తీసుకోవాలి



**నెరడిగొండ ఆగస్టు26(జనంసాక్షి):** గణేష్ మండపాల నిర్వాహకులు,ప్రైవేట్ ఎలక్ట్రీషియ న్లకు ఆయా జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్ఐ ఇమ్రాన్ పే ర్కొన్నారు.మంగళవారం ఆయన పేర్కొంటు గణేష్ మండపాలను విద్యుత్ లైన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదని. మండపాలలో (ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్) అవసరమైన ఎంసీబీలు ఏర్పాటు చేయాలి. మండ పాల వైరింగ్‌ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయాలి. వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలి,కనెక్ట్ అయిన లోడుకు సరిపో యే రేటెడ్ కేబుల్ వైర్లు,సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగిం చాలి,సర్వీస్ కేబు ల్స్ హుకింగ్ చేయరాదు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడా లి,వైర్లు నేలమీద వేయరాదు,సరైన ఎర్తింగ్‌తో 3-పిన్ ప్లగ్‌లు ఉపయో గించాలి,సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత సంబం ధిత విద్యుత్ లైన్ మన్ అనుమతి లేకుండా మార్పులు చేయరాదు.ఇన్వర్టర్ లేదా జనరేటర్ వా డితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ పేర్కొన్నారు.

# స్థానిక సమస్యలు సైతం పరిష్కరించలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

- బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి




**తొర్రూరు , ఆగస్టు 26 (జనంసాక్షి) :** స్థానిక సమస్యల సాధనకై భారతీయ జనతా పార్టీ తొర్రూరు అర్బన్, రూరల్ మండలాల కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సాధన కోసం తొర్రూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యలను సైతం కనీస స్థాయిలో పరిష్కరించలేని శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి బేషరతుగా రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మండలంలో నిరుపేదలను విస్మరించి కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం శోచనీయమని, గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపాలిటీతో పాటు మండలం లోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని మురుగు కాలువల నిర్మాణం పారిశుధ్యం పరిశుభ్రత పై స్థానిక అధికారులు చొరవ చూపాలని అన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులు సింగిల్ ఫేస్ విధ్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పై మౌలిక సమస్యలపై స్థానిక శాసనసభ్యురాలు స్పందించికపోయినట్లయితే బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆనంతరం బిజెపి నాయకులు స్థానిక తహసీల్దార్ కి , మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ రాస్తారోకో ధర్నా కార్యక్రమం లో బిజెపి తొర్రూరు అర్బన్ రూరల్ మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ,గట్టు రాంబాబులు పాల్గొనగా బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపి అర్బన్ రూరల్ మండలాల నాయకులు నడిగడ్డ సందీప్, కొండా యాకన్న, అలిసేరి రవిబాబు, బి.సురేష్, గుండా సురేష్,చెన్నోజు విజయ్ కుమార్, నరకుటి చలపతిరావు,,మునిగంటి అశోక్, వి రవితేజ, శివ గణేష్, బండి శ్రీనివాస్, గంధం రాజు ,కుమ్మరికుంట్ల శ్రీకాంత్, నూకల నవీన్ ప్రవీణ్, సురేష్, ఎండి బషీర్,బొల్లం భరత్,నవీన్,రామ్మూర్తి,సందీప్, సతీష్ పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైన మట్టి గణపతులనే పూజించండి

- మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు



**మరిపెడ ఆగస్ట్ 26(జనంసాక్షి) :** మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల చేత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అందరు కూడా మట్టి గణపతులనే పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జనవిజ్ఞాన వేదిక మరిపెడ మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నదులు చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి, చేపలు మరియు జలచరాల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయి. చివరికి ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని, మట్టి తిరిగి నేలలో కలిసిపోయి భూమి సారాన్ని పెంచుతుందని తెలిపారు. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో కూడా ఇది ఉపయోగకరమని, స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మట్టి విగ్రహాల వాడకం సహకరిస్తుందని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలనీ, శు భ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉల్లాసంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం జనార్ధన చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, సుధా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎకో ఫ్రెండ్లీ గణపతి ప్రతిమలు తయారు చేసిన విద్యార్థులు



**కాళేశ్వరం , ఆగస్టు 27, (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులైన ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ల ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. మనందరం జరుపుకోబోయే గణేష్ చతుర్థికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించి మట్టి గణపతి ప్రతిమలను తయారు చేయించారు.మట్టి ప్రతిమల వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతోంది. రసాయనాలతో తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (PoP) గణపతి విగ్రహాలు నీటిలో కరిగే సమయంలో నీటి కాలుష్యానికి కారణమవుతాయి అని ఆయన తెలిపారు. ఈ రసాయనాలవల్ల ఎన్నో జలచర జీవులు అంతరించి పర్యావరణ విఘాతం కలుగుతుంది అంతే కాకుండా నీటి ఆవాసాల సహజత్వం దెబ్బతిని ఫుడ్ చైన్‌లో మార్పులు చోటు చేసుకుంటాయి. అయితే మట్టి విగ్రహాలు సులభంగా కరిగిపోతూ భూమిలో కలిసిపోతాయి. వీటివల్ల నీరు, నేల కాలుష్యం జరగదు.ప్రకృతి స్నేహపూర్వకమైన ఈ మట్టి గణపతులు మన సంస్కృతి, ఆచారాలను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను వినియోగించి పర్యావర ణాన్ని కాపాడే బాధ్యత వహించాలని అన్నారు.గత నాలుగు సంవత్సరాలనుండి తమ విద్యార్థులు ఈ మట్టి ప్రతిమలు తయారు చేసి గ్రామస్తులకు వినాయక చవితి రోజు ఉదయం పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, రాజయ్య, పీడి రమేష్, సమ్మయ్య, కవితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలి
- విద్యార్థిని,విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన, పరిశుభ్రమైన,ఆహారాన్ని అందించాలి
- ఊట్ల,మాట్టేవాడ,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల కస్మికంగా తనిఖీ
- మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు



**గూడూరు,ఆగస్టు26(జనంసాక్షి):** ప్రభుత్వ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తప్పని సరిగా సమయపాలన పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం గూడూరు మండలం ఊట్ల,మాట్టేవాడలోని బాలుర ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతి గృహాలను,కిచెన్ షెడ్,టాయిలెట్స్,తరగతి గదులు,పాఠశాల పరిసరాలను,పరిశీలించి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు.అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన, పరిశుభ్రమైన,ఆహారాన్ని అందించాలని,వర్కర్స్ తగిన జాగ్రత్తలు పాటించాలని,షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించి,ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ,విద్యార్థుల మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు,ప్రతి సబ్జెక్టుల వారిగా అభ్యాసన సామర్థ్యాలను గుర్తించాలన్నారు.టైం ప్రకారం తరగతులు నిర్వహించి,డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తే,ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని,విద్యతోపాటు క్రీడంశాలలో మెలకువలు నేర్పించాలని, స్వచ్ఛమైన తాగునీరు అందించి,స్టడీ అవర్స్ నిర్వహించాలని,ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ ఎడ్యుకేషన్,న్యూట్రీషియన్,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు పలు సలహాలు,సూచనలు చేశారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

- మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఈవో లక్ష్మీప్రసన్న



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. అదేవిధం గా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సూచన మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ఈవో బి లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ను ఆలయానికివచ్చిన భక్తులకు,గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మల్లికార్జున్,మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సొంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారు

- బాట ఉందని బాధ పెడుతున్నారు
- బాధితుడు సింగపురం వెంకటయ్య



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి):** స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో నాకు ఉన్నటువంటి సొంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టు కోకుండా కొందరు వ్యక్తులు అధి కారులకు చెప్పి కావాలని అడ్డుకుంటున్నారని, నా భూమిలో నుండి బాట ఉందని బాధ పెడు తున్నారని, అధికారులు న్యాయం చేసి ఆదుకోవాలని కాంగ్రెస్ మండల నాయకుడు, బాధి తుడు సింగపురం వెంకటయ్య కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి సింగపురం ఐలయ్య గతంలో కష్టపడి కట్టుకున్న ఇల్లు కూలిపో యిందని, అట్టి ఖాళీ స్థలాన్ని నా ముగ్గురు కూతుళ్లకు పంచడం జరిగిందని అన్నారు.ఇటీవల నా పెద్ద కూతు రుకు ఇంది రమ్మ ఇల్లు మంజూరు కాగా నేను పంచి ఇచ్చినస్థలంలో ఇల్లు కట్టుకుందామని ముగ్గుపో యగా కొందరు వ్యక్తులు అధికారులకు చెప్పి అడ్డుకుంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశాడు.తన భూమిలో తాను లేని సమయంలో అందులోకెళ్ళి పైప్ లైన్ తీసి,బాట ఉంద ని ఇల్లు కట్టుకోకుండా మున్సిపాలిటీలో ఫిర్యాదు చేశా రని అన్నారు. గతంలో పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయగా తనకున్న పేపర్లు చూపించడంతో ఆరోపన చేసిన వారి వద్ద ఎలాంటి ఆధా రాలు లేకపోవడంతో తనదే భూమి అని తేలిపోయిందని అన్నారు. ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్ కు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. ఇల్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని బాధితుడు సింగపురం వెంకటయ్య అధికారులను కోరారు.

## ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ



**బెల్లంపల్లి, ఆగష్టు 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని హై స్కూల్లో మంగళవారం ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ అబ్దుల్ హై మాట్లాడుతూ.. సంపూర్ణ అక్షరాస్యత మండలంగా నెన్నెల మండలం ఉండాలని కోరారు. ప్రతి విద్యావంతుడు తనవంతుగా కనీసం ఇద్దరు నిరక్షారాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నారు. అందరు సహకరిస్తేనే ఇది సాధ్యం అవుతుందన్నారు. గ్రామాల వారీగా ఈ కార్యక్రమాన్ని విజయ చేయాలని కోరారు. ఉల్లాస్ మండల స్థాయి శిక్షణలో ఉపాధ్యాయులు, ఐకేపీ, సీఆర్పీ, ఏమార్పి లు పట్టుద లతో కృషి చేయాలన్నారు. మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధిం చాలని సూచించారు. డిజిటల్ అక్షరాస్యత కూడా సాధించాలని ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీలలో నిర్వహి ంచాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈవో చంద్ర శేఖర్ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం మధుమోహన్, ఏపీఎం త్రయంబక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామాల సీఏలు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సిబ్బంది ఫోన్ నెంబర్లు



**బెల్లంపల్లి, ఆగష్టు 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలంలో విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. గతంలో బీఎస్ఎన్ఎల్ నంబర్లు వాడకంలో ఉండగా బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సరిగా పనిచేయక పోవడంతో ఎయిర్టెల్ కు మారారు. బెల్లంపల్లి ఏఈ 8712484117, సబ్ ఇంజనీర్ 8712484124, ఫోర్ మెన్ 8712484115, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ 8712484116, లైన్ ఇన్స్పెక్టర్ బజార్ ఏరియా 8712484113, లైన్ మెన్ బజార్ ఏరియా 8712484114, లైన్ మెన్ కాల్ టెక్స్ 8712484120, లైన్ మెన్ రడగంబాల బస్తీ 8712484121, సబ్ స్టేషన్ కాల్ టెక్స్ 8712484118, సబ్ స్టేషన్ శివాలయం, రూరల్ పరిధిలో పాత బెల్లంపల్లి, కన్నాల, అంకుశం, ఆకెనపల్లి, లింగాపూర్, సోమగూడెం, బుచ్చయ్య పల్లి లైన్ మెన్ 87124 87044, లైన్ ఇన్స్పెక్టర్ 87124 84107, బుదాకలాన్, చాకెపల్లి, బుదాఖుర్దు, చంద్రపల్లి ఏఎల్ఎం 95506 74784, లైన్ మెన్ 87124 84108, లైన్ ఇన్స్పెక్టర్ 99853 79993, పెర్కపల్లి, బట్వాన్ పల్లి, మాల గురిజాల,రంగ పేట, గురిజాల, లంబాడి తండా ఏఎల్ఎం 91002 78277, లైన్ ఇన్స్పెక్టర్ 98474 91981, ఎస్ఎల్ఐ 98494 20626, సబ్ ఇంజనీర్ 87124 84112, ఏఈ 87124 84110 నంబర్లలో అందుబాటులో ఉంటారని డీఈ రాజన్న తెలిపారు. వినియోగదారులు గమనించాలన్నారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు



**గణపురం, ఆగస్టు 26 (జనంసాక్షి):** పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల మట్టి వినాయకులను తయారుచేసి పాఠశాల ఆవరణలో ఊరేగింపు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు తో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ మట్టి వినాయకులు తయారు చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అనే విషయం గురించి పిల్లలకు చెప్పడం జరిగింది. అదేవిధంగా మట్టి వినాయకులు మానవ ఆలికి ఎంతో ఉపయోగం రంగురంగుల వినాయకులతో పర్యావరణం కలుషితం అయ్యే అవకాశం ఉందని వాతావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడుకోవాలని మన దేశ ప్రజల మీద ఉందని చెప్పారు. పాఠశా డైరెక్టర్ ఎల్ యాదగిరి మాట్లాడుతూ వినాయకుని పుట్టినరో జు అయిన భాద్రపద మాస శుక్ల పక్ష చతుర్థి నాడు అదేవిధంగా వినా యకుడు లోక గణనాయకుడు అని ఇదే రోజున వెలిశారని ప్రిన్సి పాల్ అన్నారు. వినాయక చవితి నాడు 21 రకాల పత్రాలతో పూజ నిర్వ హించడం విశేషం ఈరోజు ప్రతి తెలుగు ఇంటి ఆవరణలో ఉండ్రా ళ్ళు వెంకన్న అడుగులు వేసుకోవడం ఆనవాయితీ అని ఉపన్యా సించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండ్ పి శివ శంకర్, డైరె క్టర్ జగన్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి విరాళామందించిన

- ఇమ్మడి జితేందర్ రెడ్డి



**బచ్చన్నపేట ఆగస్టు 26 (జనంసాక్షి):** ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని , కేశిరెడ్డి పల్లెలో చాకలి ఐలమ్మ, విగ్రహ నిర్మాణం కోసం బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి తన వంతు సాయంగా 30 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మామి డాల ప్రభాకర్, లక్ష్మణ, చెన్నయ్య,దుర్గాప్రసాద్, మహేష్, బిక్షపతి, పరిషయ, సిద్ధులు తదితరులు ఉన్నారు.

## ఎర్రగుంట చెరువు కబ్జాపై కదిలిన అధికార యంత్రాంగం



**బెల్లంపల్లి, ఆగస్టు 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ ఎర్రగుంట చెరువు కబ్జాకు గురైందని పలు రాజకీయ పార్టీలు ఇటీవల జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడంతో స్పందించిన అధికారులు ఎర్రగుంట చెరువుపై సమగ్ర సర్వే చేపట్టారు. ఎర్రగుంట చెరువు శిఖం భూములు కబ్జాకు ఎంత మేరకు గురయ్యాయో సర్వే చేస్తున్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో చెరువు కొలతలు తీసు కుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువును చెర బట్టా రనే ఆరోపణలు నేపథ్యంలో రెవెన్యూ అధికారుల సర్వేపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఎర్రగుంట చెరువుకు గండి కొట్టి కబ్జాకు పాల్ప డ్డారని వచ్చిన ఆరోపణలపై ఎలాంటి నివేదిక వస్తుం దోనని అం దరు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## వశిష్ట హైస్కూల్లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన



**నిర్మల్ టౌన్,ఆగస్టు26,(జనంసాక్షి):** స్థానిక వశిష్ట హై స్కూల్లో వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణాన్ని కాపాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశా ల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి కాలం లో గణపతి విగ్రహాలు పివోపి , ఇతర రసానయాలతో చేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని దీనివల్ల రాబోవు కాలం లో ఎదు రయ్యే సమస్యలగుర్చి విద్యార్థులకు వివరిస్తూ మట్టి విగ్రహాలు పెట్టడం వల్ల కలిగే లాభాలను తెలియ జేశారు . ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్ట ణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సెమినార్ హాల్లో పాఠశాలనుంచి రిటైర్ అయినటువంటి చింతనూరి రవీం దర్ కాలనీ మిత్రులు విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈసమావేశానికి హెచ్ఎం మిశ్రగం డ్ల సంపత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆర్డిఓ వెంకన్న, డిపిఓ స్వరూప, ఎంపీడీవో విజయ శ్రీ, ఎంఈఓ కొమురయ్య , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమలత హాజరై మాట్లా డారు. ఈ కార్యక్రమం లో దాతలు గాలి సాంబయ్య,జంగిలి రాజేష్, కుసుమ రమేష్, మందల నరసింహారెడ్డి, క్షీరసాగర ప్రవీ ణ్ కుమార్,గుడిశాల పాండు,మల్లెల సిద్ధిరాములు,రంగు మధు కర్, గొర్ల కుమారస్వామి, గదౌలాగర్ శ్రీనివాస్, సిరంగి జీవన్ కుమార్, చింతనూరి రవీందర్,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలని సిపిఎం ధర్నా

**పరకాల, ఆగస్టు 26 (జనంసాక్షి):** రైతులకు పంటకు సరిపడా యూరియా బస్తాలను సకాలంలో అందిం చాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం రోజున పరకాల లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులు యూరియా బస్తాలను నిలువ ఉంచుకొని రైతులకు అందించడం లేదని, ఇతర మందులు కొంటేనే యూరియా బస్తాలు అమ్ముతామని చెప్పడ ంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని, వ్యవసా య అధికారుల పర్యవేక్షణ కరువైందని, షాపుల యజ మానులు రైతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు ఇవ్వకుంటే సిపిఎం పార్టీ తరపున పోరాటం చేపడుతామని హెచ్చ రించారు.పరకాల లో ఉన్న వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని, ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులను మోసం చేస్తున్న పార్టీలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరకాల లోని ఫర్టిలైజర్ షాపులో యూరియా బస్తాలు నిలువ ఉన్న రైతులకు ఇవ్వకుండా, అదనంగా 500 మందులు కొంటేనే ఇస్తామని, రైతులను ఇబ్బం ది పెడుతుంటే సిపిఎం నేతలు వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి రమ్మనడంతో అధికారి స్పందించి నిల్వ ఉన్న యూరియా బస్తాలను రైతులకు ఇవ్వాలని చెప్పడంతో పాటు, రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని షాపుల యజమాన్యాలను హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు ఈశ్వర్ బొజ్జ హేమంత్ రైతులు పాల్గొన్నారు.




# గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. బిజెపి

**బచ్చన్నపేట ఆగస్టు 26 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. మంగళవారం మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని సమస్యల గురించి తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సన్న వడ్ల కు బోనస్500 ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇంతవరకు చెల్లించక పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మండల కేంద్రంలో మరియు మండలం లోని అన్ని గ్రామాలలో అన్ని బీటీ రోడ్లు ధ్వంసం అయినాయని కాబట్టి వాటి స్థానం లో కొత్త రోడ్లు వేయవలసిందిగా డిమాండ్ చేశారు. స్థానిక సంస్థ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ కార్యకర్తకు మాత్రమే ఇందిరమ్మా ఇల్ల ను మంజూరు చేయడం సిగ్గు సెట్ అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రతి గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గద్ద రాజు, జలంధర్ ఉపాధ్యక్షులు చక్రపాణి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కక్కర్ల గణేష్, జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చిమ్ముల నరేందర్ రెడ్డి, చంద్రమౌళి , శీలం కోటి రాజు, నాయకులు కనకయ్య, రాము, పిట్టల ఎల్లయ్య,రాంబాబు, కిషన్, భాస్కర్, మల్లేష్ బూత్ అధ్యక్షులు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మట్టి విగ్రహాల పంపిణీ




**బెల్లంపల్లి, ఆగస్టు 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ వేర్వేరు కార్యక్రమాల్లో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. శివాజి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జనహిత సేవా సమితి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. పర్యావర ణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించవద్దని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో కలిసి మెలిసి నిర్వహించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, భక్తులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# 20 ఫీట్లు ఎత్తు పెంచండి

## అధికారుల కోరిన రైతులు



**నర్సంపేట ఆగస్టు 26 (జనంసాక్షి) :** నాగపూర్ టు విజయవాడ నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు బ్రిడ్జి ఎత్తు పెంచే విషయమై మంగళవారం. బంజారాహిల్స్ సాగర్ సొసైటీ ఎన్హెచ్ఏఐ నేషనల్ హైదరాబాద్ కలిసినట్టు. అలంకార్ పేట రైతులు. మాజీ సర్పంచి మాదాస్ రవి. తెలిపారు . వారు మాట్లాడుతూ . రీజనల్ ఆఫీసర్ శివ శంకర్ . కలిసి అతి తక్కువ 14 ఫీట్ల ఎత్తు నిర్మాణంలో జరుగుతున్న బ్రిడ్జి రోడ్డు విషయమై ఆపుదల చేసి సరైన ఎత్తు సుమారు 20 ఫీట్లకు పెంచే విధంగా అనుమతులు ఇవ్వవలసిందిగా సంబంధిత ఆఫీసర్ కలవడం జరిగినది పేర్కొన్నారు. దానికి రీజనల్ ఆఫీసర్ శివశంకర్ . స్పందించి ఇట్టి విషయమై తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఎత్తు పెంచే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది తెలిపారు . కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ గటిక అజయ్ కుమార్ .మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి .మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య. . మాజీ వైస్ ఎంపీపి కర్పూరపు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న .మాజీ నాగెల్లి శ్రీనివాస్ .సొల్లేటి రవికుమార్ .మల్లం కొండయ్య .ఎడ్ల లక్ష్మీనారాయణ. మాదాసు సదానందం. బోల్ల భూపాల్ .వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారని తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వాజేడు ఆగస్టు 26 ( జనం సాక్షి)**ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు చెరుకూరు మురుమూరు గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్య పాలై ఆసుపత్రిలో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయిన రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన లబ్ధిదారులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది పేరూరు గ్రామానికి చెందిన ఎస్.కె నసీమా కు ఒక లక్ష 32000 చెరుకూరు గ్రామానికి చెందిన కాకర్లపూడి లావణ్య కు 60000 మురుమూరు గ్రామానికి చెందిన బోధ బోయిన చంద్రశేఖర్ కు 37,500 రాంపురం గ్రామానికి చెందిన ఇస్రారికి 36,000 ల చెక్కులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ అనారోగ్య పాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులకు ప్రతినెల ప్రతి మండలానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతుందని దీనిలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవతో లబ్ధిదారులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనారోగ్య పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని ఆయన కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి చెన్నం శ్రీను పసుల లక్ష్మణ్, చెన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం



**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 26(జనం సాక్షి):**-వెంకటాపురం మండలకేంద్రం లోని తిప్పాపురం పంచాయతీ పరిధిలో గల పెంకవాగు , కలిపాక గ్రామాలలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం పెంకవాగు కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి భాస్కర్ హాజరై మాట్లాడుతూ మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలనిఅన్నారు.ఇంటి చుట్టుపక్కల ఏమైనా నీరు నిల్వ ఉంటే శుభ్రంగా చేసుకోవాలని చూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా రావడం వల్ల విష జ్వరాలు చాలా మందికి వస్తున్నాయని అన్నారు.. కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని ఇంటి చుట్టూ మురుగునీరు చేరకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు వెంకటాపురం మండల కోఆ ర్డినేటర్ జి హనుమంత్,యానిమేటర్స్ ప్రశాంత్,నరేష్,పద్మ, ఉషా, రమాదేవి, స్వరూప, సుజల ,ఆశా వర్కర్, రెండు గ్రామాల ప్రజలు 120 మంది పాల్గొన్నారు.

# కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదాన మహోత్సవం



**భీమదేవరపల్లి:ఆగస్టు26(జనం సాక్షి)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త కొండ గ్రామంలోని ప్రసిద్ధ చెందిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం అన్నదాన సేవ భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ సందర్భంగా హనుమకొండకు చెందిన భక్తుడు శ్రీ వీరన్న కుమారస్వామి కుటుంబ సమేతంగా ప్రత్యేక దర్శనానికి విచ్చేసి, భక్తి భావంతో రూ.3,000 విరాళం సమర్పించారు. అనంతరం సుమారు 30 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.దేవాలయ పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగగా, అన్నదాన కార్యక్రమం కుమారస్వామి పేరు-గోత్రనామాలతో ఘనంగా జరిగింది.భక్తి మార్గంలో అన్నదానం మహాదానం అని పురాణాలు చెబుతాయని, ఇలాంటి సేవలు సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తాయని దేవస్థానం ముఖ్య అర్చకులుమొగిలిపాలెం రాంబాబు పేర్కొన్నారు. అదేవిధంగా, శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు కుమార స్వామి వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ స్వామివారి ఆశీర్వాదాలు కురువాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషిచేయాలి

**నర్సంపేట ఆగస్టు 26 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట ఆర్టీసీ డిపోను ఈడీ కరీంనగర్ జోన్ ప్. సోలమన్ సందర్శించారు. ప్రయా ణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్త రూట్ లకు బస్సుల ఏర్పాటు, వస్తున్న ఆదాయంపై ఈడీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన టీం ట్వంటి ఉద్యోగుల సమావేశంలో ఈడి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయా ణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలోఉంచుకొని నిరంతరం అప్ర మత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు తోడ్పాటు అందించాలని కోరారు.డిపో ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిపో అధికారులు రాజశేఖర్ , రంజిత్ . సూపర్ వైజర్లు, సెక్యూరిటీ హెడ్, ఉద్యోగులు పాల్గొన్నారు



# జనహిత పాదయాత్రలో పాల్గొన్న కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 ( జనం సాక్షి ) :**టీపీసీసీఆధ్వర్యంలో రాష్టంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేం దర్ రెడ్డి, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్విని రెడ్డి, చల్లా వంశీచందర్ రెడ్డితో కలిసి మండల కేంద్రానికి చెందిన, వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ వర్ధన్నపేట లో జరిగిన పాదయాత్ర లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరం లో ఎన్ ఎస్ యూ ఐ అల్ ఇండియా అధ్యక్షులు గా మీనాక్షి నటరాజన్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడి గా పొన్నం ప్రభాకర్ ఉన్నపుడు వారి నాయకత్వం లో విద్యార్థి సంఘము నాయకుడిగా యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నాయ కత్వంలోపనిచేస్తూ గతంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తో ప్రజల సమస్యలను తెలుసు కోవడానికి పాల్గొనడం జరిగింది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆదిలాబాద్ లో రాహుల్ గాంధీ తో 15 సంవత్సరాల క్రితం,3 సంవత్సరాల క్రితం హాత్ సే హాత్ జోదో యాత్రలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ పాదయాత్ర లో పాల్గొనడం జరిగింది అని అన్నారు.యువజన కాంగ్రెస్ లో ఏఐసీసీ నాయకులు వంశీ చందర్ రెడ్డితో పాదయా త్ర చేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సందర్భంగా పాదయాత్ర చేయడం ఆనందంగా ఉంద న్నారు.


# చిట్టి చేతులు తయారుచేసిన మట్టి వినాయకులు



**నిర్మల్ రూరల్, ఆగస్టు26,(జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలోని స్థానిక విజయ ఉన్నతపా ఠశా లలో వినాయక చవితి పం డుగను పురస్కరిం చుకొని పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి ప్రదర్శిం చారు. ఈ మట్టి ప్రతిమలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు సామ మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులను ప్రతిష్టించుకోవాలని ,కేవలం మట్టి తో తయారుచేసిన వినాయకులను పూజించి పర్యావ రణాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో పండుగని ఘనంగా జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వాడకూడదని నీటిని కలుషితం చేయవద్దని కోరారు. వినాయక చవితి ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకి వివరించారు.ఈ కార్యక్ర మంలోపాఠశాలఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరంఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాక్షరత మిషన్ వాలంటీర్లకు శిక్షన కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి జె.రవికుమార్

**గూడూరు,ఆగస్టు26(జనంసాక్షి):**నవ భారత్ సాక్షరత మిషన్ వయోజన విద్య శిక్షణపై గ్రామ విఏఓ లకు మండల విద్యాధికారి జె.రవికుమార్ అవగాహన కల్పించారు. కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా మంగళవారం గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఈకార్యక్రమాన్ని మండల విద్యాధికారి రవి కుమార్,ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, సత్యనారాయణ, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్బంగా రవి కుమార్ మాట్లాడుతూ గూడూరు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక టీచర్ ,గ్రామ విఏవో లకు ఒకరోజు శిక్షణలో తీసుకున్నామని,రిసోర్స్ పర్సన్ గా యాకయ్య,శ్రీనివాస్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీల నుండి ఒక టీచర్ ఒక వీఏవో చొప్పున శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారని,త్వరలో ప్రారంభం జరగనున్న నవభారత్ సాక్షరత మిషన్ వయోజన విద్యా శిక్షణ కార్యక్రమంకు సంబంధించిన పలు శిక్షణ అంశాలను వారికీ వివరించా రని, ఈనెల 28న గ్రామ పంచాయతీ స్థాయిలో సాక్షరత మిషన్ వాలంటీర్లకు ఇదే శిక్షణా కార్యక్రమాన్ని టీచర్,వీఏవో,లకు కలిపి నిర్వహిస్తామని ఈకార్యక్రమంలోఏపీఎంవీరయ్య,టీచర్లు,వీఏవోలు,హాజరయ్యారు.



## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**బెల్లంపల్లి, ఆగష్టు 26, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీ లించారు. ల్యాబ్, మందుల స్టాక్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది పనివేళలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిస్థితులు అంచనా వేసి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీహెచ్ఓ సత్తయ్య, మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్, ఫార్మసిస్ట్ నారాయణ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## రేషన్ డీలర్లకు నెల నెల కమిషన్లను వెంటనే అందించాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 26 (జనం సాక్షి):** రేషన్ డీలర్లకు నెలనెల అందించే కమిషన్లను ప్రభుత్వం వెంటనే అందిం చాలని చెన్నారావుపేట రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నా యకులు కోరారు. ఈ మేరకు రేషన్ డీలర్లు రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆదే శాల మేరకు చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి వినతి పత్రాన్ని అందిం చారు. రేషన్ డీలర్లకు నెలనెల అందించే కమిషన్లను గత ఐదు నెలలుగా ప్రభుత్వం అందిం చలేదన్నారు. వెంటనే నెల నెల అందించే కమిషన్లను అందించి తమను ఆదుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తొగరు మల్లారెడ్డి, కోత్వాల మమత రాజు, బాసాని శ్రీని వాస్, కన్నం బొల్లెపల్లి సరితరాజు, గుగులోతు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం




**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 26(జనంసాక్షి):**మట్టి వినాయకులను పూజిద్దాం అని కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ దేశంలో అతిపెద్ద పండగ అయినటువంటి వినాయక చవితిని పురస్కరించుకొని కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టి ప్రతిమలను తయారుచేసి వారు ఇంటి వద్దనే స్వయంగా తయారు చేసుకొచ్చునటువంటి విగ్రహాలతో ఎస్ ఆర్ ఆర్ తోట కరీమాబాద్ పురవీధుల గుండా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఈ ర్యాలీని ప్రారంభించారు మరియు గణపతి విగ్రహాలని మట్టితోనే తయారుచేసి వాటిని వినియోగించాలని దాని వలన ప్రకృతికి హాని జరగదని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు మరియు విద్యార్థినీ విద్యార్థులు మట్టి విగ్రహాల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ తెలియజేస్తూ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ గణపతి వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని అయ్యావార్లతో ఒక రిక్షా బండి పై ఊరేగిస్తూ పురవీధుల గుండా గణపతి ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి పాఠశాల డైరెక్టర్ దాసిరజని ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు



**పర్వతగిరి ఆగస్టు 26: (జనం సాక్షి)** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పర్వతగిరి ఉన్నత పాఠశాలలో వినా యక చవితి ముందస్తు ఉత్స వాలను విద్యార్థులతో మట్టితో చేయబడిన గణేష విగ్రహాలను పూజించి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని విద్యార్థులు ఈ నవరాత్రులను వృధా చేయకుండా భక్తి భావంతో పాటు చదువు పట్ల కూడా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 ఫీట్లు ఎత్తు పెంచండి అధికారుల కోరిన రైతులు



**నర్సంపేట ఆగస్టు 26 (జనం సాక్షి)**నాగపూర్ టు విజయవాడ నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు బ్రిడ్జి ఎత్తు పెంచే విషయమై మంగళవారం. బంజారాహిల్స్ సాగర్ సొసైటీ ఎన్ హెచ్ ఎ ఐ నేషనల్ హైదరాబాద్ కలిసినట్టు. అలంకార్ పేట రైతులు. మాజీ సర్పంచి మాదాస్ రవి. తెలిపారు . వారు మాట్లాడుతూ . రీజనల్ ఆఫీసర్ శివ శంకర్ . కలిసి అతి తక్కువ 14 ఫీట్ల ఎత్తు నిర్మాణంలో జరుగుతున్న బ్రిడ్జి రోడ్డు విషయమై ఆపుదల చేసి సరైన ఎత్తు సుమారు 20 ఫీట్లకు పెంచే విధంగా అనుమతులు ఇవ్వవలసిందిగా సంబంధిత ఆఫీసర్ కలవడం జరిగినది పేర్కొన్నారు. దానికి రీజనల్ ఆఫీసర్ శివశంకర్ . స్పందించి ఇట్టి విషయమై తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఎత్తు పెంచే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది తెలిపారు . కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ .మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి .మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య. . మాజీ వైస్ ఎంపీపీ కర్నూరపు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న .మాజీ నాగెల్లి శ్రీనివాస్ .సొల్లేటి రవికుమార్ .మల్లం కొండయ్య .ఎడ్ల లక్ష్మీనారాయణ. మాదాసు సదానందం. బోల్ల భూపాల్ .వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారని తెలిపారు

## పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాల వితరణ



**పర్వతగిరి ఆగస్టు 26:( జనం సాక్షి)**పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ అనుకూల వేడుకలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేకమైన మరియు స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు తమ చేతులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ చొరవ హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజ మట్టి విగ్రహాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహి ంచడమే కాకుండా, పర్యావరణాన్ని రక్షించడం యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులలో అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నుండి ప్రశం సలు లభించాయి. స్థిరత్వం, బాధ్యత మరియు సాంస్కృతిక విలువల సందేశాలను వ్యాప్తి చేయడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించవచ్చునని చైర్మన్ అశోక్ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మహేందర్ డైరెక్టర్ రమేష్ ప్రిన్సిపాల్ స్వాతి ఇంచార్జ్ శశికళ జయంత్ ఉపధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం



**భీమదేవరపల్లి:ఆగస్టు26(జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని ప్రసిద్ధ చెందిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం అన్నదాన సేవ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండకు చెందిన భక్తుడు శ్రీ వీరన్న కుమారస్వామి కుటుంబ సమేతంగా ప్రత్యేక దర్శనానికి విచ్చేసి, భక్తి భావంతో రూ. 3,000 విరాళం సమర్పించారు. అనంతరం సుమారు 30 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. దేవాలయ పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగగా, అన్నదాన కార్యక్రమం కుమారస్వామి పేరు–గోత్రనామాలతో ఘనంగా జరిగింది. భక్తి మార్గంలో అన్నదానం మహాదానం అని పురాణాలు చెబుతాయని, ఇలాంటి సేవలు సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తాయని దేవస్థానం ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు పేర్కొన్నారు. అదేవిధంగా, శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు కుమారస్వామి వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ స్వామివారి ఆశీర్వచనాలు కురువాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య పై అధికారులు చర్యలు తీసుకోవాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 26(జనం సాక్షి):** విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య పై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, బోడ తండావాసులు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సోమవారం రాత్రి చెరువుకొమ్ము తండ గ్రామంలోని బోడ తండాలో ట్రాన్స్ ఫార్మర్ దగ్గర విద్యుత్ వైరు తెగిపోయిందన్నారు. దీంతో రాత్రి 7 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని స్థానికులు దగ్గరలోని ట్రాన్స్ ఫార్మర్ దగ్గరికి వెళ్లి చూడగా విద్యుత్ తీగ తెగి ఉండడాన్ని గమనించి మురళి నాయక్ కు తెలిపినట్లు తెలిపారు. ఆయన ట్రాన్స్ ఫార్మర్ దగ్గరికి వెళ్లి చూసి అక్కడి పరిస్థితి గురించి విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య కు ఫోన్ ద్వారా తెలుపగా మీరు చెప్పగానే మేము రావాలా.. మాకు పర్సనల్ పనులు ఉండవా... అని తాను నోటికి వచ్చినట్లు దురుసుగా మాట్లాడినట్లు ఆరోపించారు. తండావాసులందరం చీకట్లో రాత్రంతా బిక్కుబిక్కుమంటు గడపాల్సి వచ్చిందని వర్షాకాలంలో ఎటు నుంచి ఏ విషపురుగు వస్తుందో అనే భయం గుప్పిట్లో రాత్రంతా ఉండిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత విద్యుత్ ఉన్నతాధికారులు విధుల పట్ల అలసత్వం వహించి దురుసుగా ప్రవర్తించిన విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ నాగయ్య పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



**నడికూడ, ఆగస్టు 26 (జనం సాక్షి):**తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం మంగళవారం రోజున నడికుడ మండలంలోని కంటాత్మకూరు గ్రామంలో పత్తి, వరి, పసుపు పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 %ప్రావీ%) ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని, ఆలస్యంగా విత్తిన పత్తిలో 1:20 నిష్పత్తిలో ఫ్లునికామైడ్ మందును నీటిలో కలుపుకొని బొట్టు పెట్టే పద్ధతి ద్వారా లేత కాండానికి అంటు విధంగా మొక్కలకు పూసుకోవాలి అని సూచించారు.మొక్కజొన్న లో కత్తెర పురుగులు , ఆకు మాడు తెగులు గమనించడం జరిగిందని, కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున మొవ్విలో పడే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. ఆకుమాడు తెగులు నివారణ కొరకు ప్రొపికోనజోల్ అనే మందును ఎకరాకి 200 పిచికారి చేయాల్సిందిగా సూచించారు.ఆలస్యంగా వరి సాగు చేసేవారు స్వల్పకాలిక రకాలను సాగు చేయాలని, కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని సూచించారు. గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు ఫినాక్సి ప్రాప్ ఈథైల్ (రైస్ స్టార్) అనే మందును ఎకరాకి 350 మిల్లీలీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే వెడల్పాటి ఆకు కలుపు మరియు తుంగ నిర్మూలనకై ట్రై ఫోమో ఈత్ ఆక్సీ సల్ఫురాన్ ( కౌన్సిల్ ఆక్టివ్) మందును ఎకరానికి 90 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు.పసుపు పంట లో అధిక వర్షాల సమయంలో దుంప కుళ్ళు మరియు దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. దుంపకుళ్ళు నివారణకు మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని, మెటల్ ఆక్సిల్ ,మా%శీ%కోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. దుంప పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బో ఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలి.అలాగే పొటాష్ లోపం నివారణకు (13-0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ ఆర్. విశ్వతేజ తో పాటు పోరిక.జై సింగ్ (మండల వ్యవసాయ అధికారి), ఏ ఈ ఓ గోపీనాథ్ , అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# సాయుధ దళ కార్యాలయం ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి

**ములుగు బ్యూరో,ఆగస్ట్26(జనం సాక్షి):**మంగళవారం రోజున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి వార్షిక తనిఖీలలో భాగంగా ములుగు జిల్లా సాయుధ దళ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మొదటగా సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సాయిధ దళ కార్యాలయం పరిసరాల ను, వాటి పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికాం ులందరినీ పిలిచి వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు.వివిధ కార్యాలయాలు మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఆయా కార్యాలయాలకు వెళ్ళి రికార్డులను పరిశీలించి,ఆయా కార్యాలయాలలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు.బిడి టీం కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో ఉన్న అత్యాధునిక పరికరాల గురించి,వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.బీడీ టీం సభ్యులు తమ విధులలో ఎల్లవేళలా అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు.మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ను సందర్శించి, అందులో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది గురించి వివరాలు ఆరా తీశారు. జిల్లాకు



కేటాయించిన వాహనాల గురించి, వాటి పనితీరుపై సమీక్ష చేశారు.సిబ్బ%శీ%ది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ఈ తనిఖీలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఆర్ఐ లు స్వామి,సంతోష్,వెంకటనారాయణ, తిరుపతి,ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణి

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** జిఎం కార్యాలయంలో,నస్పూర్ కాలనీలోని సేవాభవన్లో ముఖ్య అతిథులుగా ఏరియా సింగరేణి ఎస్ఓటు జిఎం సత్య నారాయణ,సేవా అధ్యక్షురాలు ఉమారాణిశ్రీనివాస్ పాల్గొనగా వినాయక మట్టి విగ్రహాలను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన వినాయక చవితిని ప్రజలందరూ ఆనందాల మధ్య జరుపుకోవాలని,తమ యొక్క సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,అలాగే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని,అలాగే భావితరాలకు మంచి పర్యావరణం అందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి,ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఏరియా ఇంజనీర్ సాంబశివరావు,డీజీఎం వర్క్ షాప్ రవీందర్,ఎన్విరాన్మెంట్ అధికారి రెడ్డి,సీనియర్ పిఓ కాంతారావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,ఎస్టేట్స్ అధికారి మహేష్, జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్,సేవ సెక్రటరీ కొట్టి జ్యోతి ,సేవా సభ్యురాల్లు ,జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన శ్రీనివాస్ కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు



**ఏటూరునాగారం,ఆగష్టు 26(జనంసాక్షి).**మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కోట శ్రీనివాస్ ను ఉత్తమ సేవలందించిన ఉద్యోగిగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ములుగులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు. ఈ నెల 18న కళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందము కలిసి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందినందుకు శ్రీనివాసు ను సన్మానించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సంధానకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా జ్యోతి, కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, శేఖర్, భాస్కర్, శ్రీకాంత్, భాస్కర్, విజయలక్ష్మి, సురేష్, లక్ష్మి, అధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఆగస్టు 26 (జనం సాక్షి):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ,బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమంచి రమేష్, రవి, పర్వతం భీములు,యాకయ్య, రాజు, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు అనుముల రాజు, నరసయ్య దాదాపు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ



**రాయపర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):**బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైఖ్య కార్యాలయంలో 50 మంది సీఏలకు,రైతు వేదికలో 80 మంది అంగన్వాడీ టీచర్లుకు కలిపి 130హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు గారు,టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,ఎండీ నయీమ్,కిషన్ నాయక్,యాకుబ్ నాయక్,విజయ్ నాయక్,బద్రు నాయక్,వీరన్న,వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలు జరుపుకోవాలి స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డి ఎస్ వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 ( జనం సాక్షి ) :**వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు గణపతి ఉత్సవాలు ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రం లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందుజిల్లా పంచాయతీ అధికారి స్వరూప రాణి,మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ వెంకన్న మాట్లాడుతూ వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఉత్సవాలలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రశాంత వాతా వరణంలో నిర్వహించాలని సూచించారు. అందుకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని అన్నారు. మట్టి వినాయకులు పెట్టి పూజించు కోవడం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోగలుగుతా మని అన్నారు.ఈ సమావేశంలో డిపిఓ స్వరూపరాణి, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, సిఐలు జి వేణు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ లు శ్రీకాంత్, సతీష్,డివిజన్ పరిధిలోని తాహసిల్దార్లు,ఎంపీడీవోలు, సిఐలు, నీటిపారుదల శాఖ అధికా రులు, మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుపరచాలి




**రాయపర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు డాక్టర్ ఎనగందుల శ్యాంసుందర్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల విషయమై కేంద్ర ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సమక్షమునకు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు 250 చదరపు గజములు ఇంటి స్థలము,జార?ండ్ తరహా రూపాయలు 25000 పెన్షన్ సౌకర్యము, ఉద్యమకారులకు ప్రత్యేక కమిటీని ఏర్పరిచి రూపాయలు పదివేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పరచాలని అన్నారు.ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి బస్సు రైలు ప్రయాణంలో ఉచిత సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వము ఇస్తున్న ప్రజాపతకాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ సంధ్యారెడ్డి,పూలమ్మ జిల్లా కమిటీ సభ్యురాలు,జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజీరు,జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు,తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య,నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి,జిల్లా ఆర్ఎంపీల అధ్యక్షులు జలగం రమేష్,తొర్రూరు మండల నాయకులైన అన్నపురం వెంకన్న గౌడ్,కొండ వెంకన్న, ఉద్యమకారులు కోరుకొండ యాకయ్య,సమ్మయ్య గౌడు, రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్,ఉపాధ్యక్షులు అపావత్ పంతులు,మునావత్ సేవిలాల్,మునావత్ బికు నాయక్,చిలుముల యాకయ్య,బోడ పట్ల నారాయణ,మంద యాకూబ్ రెడ్డి, కునుసోతు నందియా,కొండి రమేష్,ఎస్ రెడ్డి మోహన్ రెడ్డి,భూక్య బిక్షం,బర్ల రామచంద్ర,పనికెర శ్రీనివాస్,అలుగోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మట్టితో చేసిన గణపతి ప్రతిమల వితరణ



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 26(జనంసాక్షి):** కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణా, హైదరాబాదు ఆదేశముల మేరకు పర్యావరణ నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) వారి సౌజన్యంతో ఈ రోజు ఉదయం దేవాలయమును సందర్శించిన భక్తులకు లిమట్టితో చేసిన గణపతి ప్రతిమలులి ఈఓ శ్రీమతి రామల సునీత, అర్చకులు మరియు సిబ్బంది వితరణ చేశారు.కమీషనర్, దేవాదాయ శాఖ వారి ఉత్తర్వుల ప్రకారం భక్తుల కాలక్షేపమునకు దేవాలయములో శ్రీ గడ్డం సదర్శన్ బృందం గరుడాచల నాటకం "చెంచులక్ష్మి" చిందు యక్షగాణం ప్రదర్శించారు. అనేక మంది భక్తులు వీక్షించారు.ఈ రోజు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.


## అధికారులతో సింగరేణి డైరెక్టర్ సమీక్ష సమావేశం



**శ్రీరాంపూరు(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్,బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘు కుమార్,రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం మధుసుధన్ తో కలిసి ఈ నెల 30వ తేదీన నిర్వహించే 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సంబంధించిన అంశములపై శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే వేడుకలలో ఒకటైన 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని అన్ని విభాగాల వారు వారికి కేటాయించిన పనులను త్వరగా పూర్తి చేయాలని,వేడుకలలో సింగరేణి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపించాలని,దీనిని ఒక బాధ్యతగా చేయాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు సరైన సమయంలో వినియోగదారులకు చేరాలని, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించడానికి ముందస్తు ప్రణాళికలతో వెళ్లాలని,ఉత్పత్తి వ్యయాలు తగ్గించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ,ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి,చిప్ప వెంకటేశ్వర్లు,ఏరియా ఇంజనీర్ సాంబశివరావు,ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్,రవికుమార్,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజీఎంలు ఆనంద్ కుమార్ రవీందర్,హరి నారాయణ,మల్లయ్య,ఇన్చార్జి క్వాలిటీ వెంకటేశ్వర్ రెడ్డి,పర్చేస్ అధికారి చంద్రశేఖర్,వివిధ గనుల మేనేజర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

### పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**నర్సంపేట ఆగస్టు 26 (జనం సాక్షి):** పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రధానోపాధ్యాయులు స్వరూప. మంగళవారం అన్నారు ఆమె మాట్లాడుతూ మహేశ్వరం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలలో మట్టితో వినాయ కులని విద్యార్థులు తయారు చేశారు. తెలిపారు పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. రసాయనాలతో చేసిన వినాయకుడి ప్రతిమల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని పేర్కొ న్నారు. జీవవైవి ధ్యానికి నష్టం చేయని మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్. సాగర్,వేణు బాబు,కరుణాకర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలి

- స్వేరోస్ నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు

**పర్వతగిరి ఆగస్టు 26 (జనంసాక్షి):** పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం మరియు మధర్ థెరీస జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎద్దు రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ వారు ఎంఎల్టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) విద్యార్థులకు ఉచితంగా 80 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళా సి ఆర్ టి లకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పర్వతగిరి మండల విద్యా శాఖ అధికారి గాయపు లింగారెడ్డి మరియు పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ లు మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుం డాలని అన్నారు. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరప డాలనీ మరియు ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొంటూ నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ చదువు ఒకటే జీవితాన్ని మార్చే ఏకైక ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత గిరి స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి సీనియర్ ఉపా ధ్యాయులు పాక రమేష్ బాబు స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారే జయరాజ్ జిల్లా నాయకులు బానోత్ రమేష్ మండల నాయకులు జయపాల్, విజయ్, వినోద్ కుమార్ అల్తాఫ్, గౌతమ్ పాల్గొన్నారు.

## విస్డం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు వినాయక వేడుకలు



**పర్వతగిరి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల కేంద్రములోని విస్డం పాఠశాలలో ముందస్తు వినాయక చతుర్థి వేడుకలను విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా జరుపుకున్నారు పాఠశాల విద్యార్థులు 80 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహనకు, సృజనాత్మకతను పెంపొందించుటకు మరియు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం కొరకు విద్యార్థుల చేత గణపతి మట్టి విగ్రహాలను తయారు చేపించామని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మట్టి విగ్రహాల యొక్క ప్రాముఖ్యతను తెలిపి పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ఉపయోగించేలా చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగి, హాని కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం,

### పర్యావరణాన్ని కాపాడుకుందాం



**నస్పూర్ (జనంసాక్షి):** మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఆసక్తి కలిగించే విధంగా పర్యావరణ పరిరక్షణకు మేము సైతం కట్టుబడి ఉంటామని ప ర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడిని పూజిద్దాం అని పర్యావ రణవేత్త రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రస్తుత రాష్ట్ర వాల్టా చట్టం కమిటీ మెంబర్ గుండేటి యోగేశ్వర్,పకృతి ప్రేమికుడు సింగరేణి ఆర్కే 7 గని కార్మికుడు రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసారి అందరూ మట్టి వినా యకుల్ని ప్రతిష్టించేందుకు ముందుకు రావాలని,ప్రస్తుత సమాజంలో ఇప్ప టికే వాతావరణ కాలుష్య విష కోరల్లో చిక్కుకుపోయి అనేక రోగాల బారిన పడి సతమతమవుతున్నామన్నారు. ఇకనుండి అయినా వాతావరణ కాలు ష్య నివారణకు సమాజంలో మార్పుకు నాంది పలకవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మట్టి వినాయకులతో పర్యావరణానికి కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వాలు,స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు అందరూ కలిసి అవగాహన కల్పిస్తేనే ఆచరణ సాధ్యం అవుతుందని తెలిపారు.ఏట వినాయక చవితి పండగ వస్తుందంటే ఎంత భారీ విగ్రహాలు ఏర్పాటు చేద్దామనే ఆలోచనే కానీ దానివల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి మనుషులకు జీవ జలానికి హాని కలగజేస్తుందని తెల్సుకోవాలని, రసాయనాలతో తయారు చేసే గణపతి విగ్రహాల వల్ల నీటి కాలుష్యంతో అనేక వ్యాధులు వస్తాయి,అందుకే గణప తి విగ్రహాన్ని మట్టితోనే చేసి పూజించాలని,మట్టి వినాయకుని పూజిం చడం అంటే మన పకృతిని పూజించడంతో సమానం అని, వినాయక చవితి పండగ అంటే పకృతితో ముడిపడి ఉంటుందని,చెయ్యి చెయ్యి కలు పుదాం మట్టి వినాయకుని పూజిద్దాం నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు.

## రేషన్ డీలర్లకు నెల నెల కమిషన్లను వెంటనే అందించాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):** రేషన్ డీలర్లకు నెలనెల అందించే కమిషన్లను ప్రభుత్వం వెంటనే అందించాలని చెన్నారావుపేట రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు రేషన్ డీలర్ల రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి వినతి పత్రాన్ని అందించారు. రేషన్ డీలర్లకు నెలనెల అందించే కమిషన్లను గత ఐదు నెలలుగా ప్రభుత్వం అందించలేదన్నారు. వెంటనే నెల నెల అందించే కమిషన్లను అందించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తొగరు మల్లారెడ్డి, కోత్వాల మమత రాజు, బాసాని శ్రీనివాస్, కన్నం సంజీవ, చిప్ప లక్ష్మయ్య, బొల్లెపల్లి సరితరాజు, గుగులోతు వీరన్న, పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్ట మైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు. ప్రజలందరు అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విగ్రహాల ప్రతిష్ఠలో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

**- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం సహా రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ వివరించారు. మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమా చారంపై వెంటనే స్పందించాలని



ఆదేశించారు. సహా యక చర్యల కోసం తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యం త్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

# యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామరావు

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** ప్రస్తుతం రైతులకు పెట్టుబడి సమయం కాబట్టి రైతులకు యూరియా కొరత ఏర్పడినందున తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారని వారి బాధను దృష్టిలో పెట్టుకొని వెంటనే యూరియా కొరత తీర్చాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాజీమంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇండ్ల మంజూరుచేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్ జాతీయ రహదారి నుండి తాటికొండ గ్రామం వరకు డబుల్ లైన్ రహదారితో కొత్తపల్లి తాటికొండ చివరి తండాల వాసులకు నాణ్యమైన రహ దారి నిర్మించి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలో లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని, విశ్వనాథపురం నుండి జఫర్గడ్ మండల కేంద్రాన్ని కలుపుతూ ఉన్న రహదారి డబుల్ లైన్ రోడ్డు గా మార్చి ప్రజలకు మెరుగైన రవాణాసౌలభ్యం అందు బాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రం లో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని మున్సి పాలిటీ ఆధ్వర్యంలోనే ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు ఎలాఉన్నాయో ఊహించు కోవచ్చు అన్నారు. గ్రామ పంచాయితీలలో పాలన కుంటుపడిందని పంచాయతీ సెక్రటరీలు తమ సొంత డబ్బులతో గ్రామాల్లో పనులు చేయిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని ఇక



నైనా ప్రజలకుఅందుబాటులో పరిపాలకులు ఉండేలా స్థానిక సంస్థ గత ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో, గురుకులాలలో మధ్యాహ్న భోజనం కాంట్రాక్ట్ వర్కర్స్ , మహిళా మండలి సభ్యులకు మూడు నెలలకుపైబడి బిల్లులు విడుదల చేయనందు న వారికి మద్దతుగా వెంట ఉండి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ , పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రడపాక ప్రదీప్, ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణుమూర్తి, మండల కార్యదర్శి నారబోయిన శ్రీనివాస్,నాయకులు గోనెల శివక్రిష్ణ, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

- క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి పోషకాహార కిట్లు
- హనుమకొండ జిల్లా వైద్యాధికారి డా.అప్పయ్య



**భీమదేవరపల్లిఆగస్టు 26(జనంసాక్షి) :** క్షయ వ్యాధి నుంచి రోగులు త్వరగా కోలుకోవడానికి సమయానికి మందులు వాడడమే కాకుండా సరైన పోషకాహారం కూడా అత్యంత కీలకమని హనుమకొండ జిల్లా వైద్యాధికారి డా.అల్లెం అప్పయ్య పేర్కొన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా వైద్యాధికారి డా.అల్లెం అప్పయ్య, జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు చొరవతో హనుమకొండ జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా కిట్లు అందజేశారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ మల్లీశ్వరి, ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి, సూపర్వైజర్లు రాజయ్య, రత్న భారతి, సురేందర్ జీ, మహేందర్, సిస్టర్స్ వనజ, సత్యవేద పాల్గొన్నారు

# బాధిత కుటుంబలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):** రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం బచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్,పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి,గడ్డం నర్సయ్య,గడ్డం సమ్మయ్య,ఎండీ రంజాన్, మరిపట్ల నర్సయ్య,గడ్డం సునీల్,బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- సిఐ మల్లేష్, ఎంపీడీవో జయశ్రీ



**చిట్యాల ఆగస్టు 26 (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిఐ మల్లేష్, ఎంపీడీవో జయశ్రీ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బిసి హాస్టల్ ను సీఐ, ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేసి, వంటశాల గదిని పరిశీలించి విద్యార్థులతో అల్పాహారం చేశారు. విద్యార్థు లకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులు వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**రాయపర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాని మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి సందర్శించి భూ భారతి పెండింగ్ అప్లికేషన్ వివరాలు తెలుసుకుని, సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

# అందరిని అక్షరాస్యులను చేయాలి

- మండల విద్యాశాఖాధికారి వజ్జ తిరుపతి




**ములుగు ప్రతినిధి,ఆగస్టు 26(జనంసాక్షి):** నవభారత సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్‌లో భాగంగా ఉపాధ్యాయులకు, వివోఏల కు మండలస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి వజ్జ తిరుపతి మాట్లాడుతూ, 2030 సంవ త్సరం వరకు భారతదేశం వంద శాతం అక్షరాస్యత కలిగిన దేశంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది అన్నారు. మన రాష్ట్రం కూడా దేశంలో అక్షరాస్యతలో మొదటిస్థానంలో ఉండటానికి ముఖ్యమంత్రి , విద్యాశాఖ అధికారులు కృషితో ఈ కార్యక్రమాన్ని రూపొం దించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. కావున గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులైన వయోజనులందరూ ప్రాథమిక విద్యను పూర్తి చేసి నిరంతర విద్యలో భాగస్వాములు అవ్వాలంటే గ్రామ ంలోని ఉపాధ్యాయులు , వివోఏలు ప్రత్యేక శ్రద్ధ కనబ రిచి నిరక్షరాస్యులు గుర్తించి వాలంటీర్స్ తో బోధన జరిగేలా చూడాలని అన్నారు. వాలంటీర్స్ అందరూ కూడా విద్యాదానం అన్నిటికంటే గొప్పదని భావించి దేశ అభివృద్ధిలో కీలకమైన విద్య అందరికి అందేలా చేసే కార్యక్రమంలో భాగమవడం అంటే దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయినట్టుగానే భావించాలని అన్నారు. కార్యక్రమంలో డిసిఈబి చైర్మన్ సూర్య నారాయ, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఆర్పీలు అశోక్, మండల ఉపాధ్యాయులు వివిఏలు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమ దున్నకంపై అధికారుల చర్య - గ్రామస్థులు సంతోషం



**భీమదేవరపల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలోని ఆల్పకుంట చెరువులో ఇటీవల జరిగిన అక్రమ దున్నకాలు గ్రామస్థుల్లో ఆగ్రహానికి దారితీశాయి. ఈ విషయాన్ని సోమవారం జనంసాక్షి పత్రికలో ప్రచురించగానే మండల తహశీల్దారు రాజేష్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తన సిబ్బందితో కలిసి చెరువుకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అక్రమంగా దున్నకాలకు పాల్పడిన వారిని పిలిపించి కఠినంగా హెచ్చరించారు. ఇలాంటి చర్యలు మళ్లీ కొనసాగితే చట్టపరమైన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశాడు. చెరువులను కాపాడటం ప్రభుత్వమే కాకుండా ప్రజలం దరి బాధ్యత. చెరువుల నీళ్లు ఉంటే భవిష్యత్ తరాలు నీటి కొరత సమస్య తగ్గుతుంది.చెరువును రక్షించడం అంటే గ్రామాన్నే రక్షించడం,అని అన్నారు.చెరువులు మనకే కాక,మన తరాల భవిష్యత్తుకి సాక్ష్యం!ప్రజలు కూడా చెరువులను సంరక్షించడంలో సహకారం అందించాలని కోరారు. అధికారుల ఈ వేగవం తమైన స్పందనపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## సేంద్రియ వ్యవసాయం,నానో యూరియా పై రైతులకు అవగాహన కార్యక్రమం



**నిర్మల్ రూరల్,ఆగస్టు26 (జనంసాక్షి):** నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు నానో యూరియా,నానో డాప్, సేంద్రియ వ్యవసాయం,పంటలలో సూక్ష్మ పోషకాల లోపాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు నానో యూరియా వలన ఉపయోగాలు సేంద్రీయ వ్యవసాయం సాగు గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో అధిక సంఖ్యలోరైతులు పాల్గొని పంటలు సాగు గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంబాజీ, రైతులు పాల్గొన్నారు.

## కార్మికులకు మా కుటుంబం అండగా ఉంటుంది




**కాసిపేట ఆగస్టు 26 (జనంసాక్షి):** కార్మికులకు తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. కార్మికుల కోసం పనిచేసిన కుటుంబం మాదే అని ఓరియంట్ ఆదాని సిమెంట్ కంపెనీ ఎలక్షన్ గేట్ మీటింగ్ లొ అన్నారు మా అభ్యర్థి పుష్కరి విక్రం రావు గెలిపించాలని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. స్థానికుడైన విక్రమ్ రావు ను గెలిపిస్తే కార్మికులకు అందుబాటులో ఉంటారని కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అభ్యర్థి విక్రం రావు మాట్లాడుతూ కార్మికుల కోసం పని చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏనాడు కార్మికుల కోసం పనిచేసిందేమీ లేదని, స్థానికంగా ఉంటానని నన్ను గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్మిక నాయకులు, ఏనుగు తిరుపతిరెడ్డి, రౌతు సత్తయ్య, రత్నం ప్రదీప్, భారతాని, సతీష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 26(జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అనుమతిలేని నిల్వ చేసిన మందుల సీజ్

- 35 రకాల అల్లోపతి మందులు స్వాదీనం
- నిందితుని క్రిమినల్ కేసు నమోదు



**పాలకుర్తి, ఆగస్టు 26(జనంసాక్షి):** అనుమతి లేకుండా ఔషదాలు నిలువ చేసిన మండలంలోని ఓ క్లినిక్ ను ఔషధ తనిఖీ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని వావిలాల గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న శ్రీనివాస క్లీనిక్ ను మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. వరంగల్ నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మీ పర్యవేక్షణలో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు ఏలే బాలకృష్ణ, జన్ను కిరణ్ కుమార్. శ్రీనివాస క్లినిక్ పై దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నిలువ చేసిన 35 రకాల అల్లోపతి మందులను సీజ్ చేసి నిర్వాహకునిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఆక్రమంగా నిల్వచేసిన ఔషధాల విలువ సుమారు రూ.20 వేల వరకు ఉంటుందని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తెలిపారు, స్టేషన్ ఘన్పూర్లోని ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ కోర్టులో సంబంధిత కేసు పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఔషధ నియంత్రణ అధికారులు ఏలే బాలకృష్ణ, జన్ను కిరణ్ కుమార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఔషధ విక్రయాలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మన్నారు. లైసెన్స్ లేకుండా మందులను నిల్వ చేయడం డ్రగ్స్, కాస్మోటిక్స్ చట్టం ప్రకారం నేరమని తెలిపారు. కొందరు గ్రామీణ వైద్యులు అనుమతి లేకుండా క్లీనిక్ లు నిర్వహిస్తూ నిషేదిత మందులను ఇండ్లలో నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు పిర్యాదులు అందుతున్నాయన్నారు. అర్హత గుర్తింపు లేని వావిలాల శ్రీనివాస క్లీనిక్ ఔషధాలు సరఫరా చేస్తున్న ఏజెన్సీలపై సైతం చర్యలు తీసుకుంటామన్నారు.

# మట్టి వినాయకులనే పూజించాలి

### పర్యావరణాన్ని కాపాడాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు



**మహదేవపూర్ ఆగస్టు 26 (జనంసాక్షి):** మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించాలని జెడ్పి హైస్కూల్ బాలికల మహాదేవపూర్ ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయు లు మడక మధు అన్నారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులైన మడక మధు , శ్రీనివాస్, వసుధ ప్రియ, లీలా రాణి ల ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు అవగాహన కల్పించి మట్టి గణపతి ప్రతిమలను తయారు మట్టి ప్రతిమల వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతోందని, రసాయనాలతో తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతి విగ్రహాలు నీటిలో కరిగే సమయంలో నీటి కాలుష్యానికి కారణమవుతాయి. ఈ రసాయనాలవల్ల ఎన్నో జలచర జీవులు అంతరించి పర్యావరణ విఘాత కల్గుతుంది. గత మూడు సంవత్సరాల నుండి మట్టి గణపతులను తయారు చేసి గ్రామస్తులకు వినాయక చవితి రోజన ఉదయం జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులచే ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, వీరేశం, సమ్మయ్య, ప్రసూనా, పూర్ణిమ, దీపికా, ఆంజనేయులు, అంజత్ పాషాతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజిద్దాం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 26(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి. పర్యావరణాన్ని కాపాడుదామని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన శివ సాయి కిరాణం యజమాని చారగొండ్ల రవి–స్వాతి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రసాయానిక పదార్థాలతో తయారే చేసిన విగ్రహాలు పర్యావరణానికి ముప్పు కలుగుతుందని అన్నారు. అందుకోసమే మట్టి విగ్రహలు మేలని ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగ శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగాణంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు రాములు, మధు, నవీన్, అర్చకులు డీ.వీ.ఆర్ శర్మ, నాగరాజు, లక్ష్మన్ ఉన్నారు.

# మట్టి వినాయకులతో ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థుల హరిత సందేశం

- ప్రకృతి స్నేహం, విద్యార్థుల కళాత్మకత మట్టి విగ్రహాలలో ప్రతిబింబం
- పర్యావరణహితంగా మట్టి విగ్రహాలతో వినాయక చవితి జరుపుకోవాలి
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ



**చెన్నారావుపేట, ఆగస్టు 26(జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను కనబరిచారు. పర్యావరణానికి హాని కలగని మట్టి వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కాకుండా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే నీటి కాలుష్యాన్ని నివారించాలి అనే సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సృజనాత్మకతను ప్రతిబింబించే విగ్రహాలను రూపొందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ.. మన పండుగలు ఆచారాలతో పాటు ప్రకృతిని కాపాడే విధంగా వినాయక చవితి వేడుకలను జరుపు కోవాలన్నారు. మట్టి విగ్రహాల తయారీ విద్యార్థులకు కళాత్మక నైపుణ్యం నేర్పడమే కాకుండా పర్యావరణానికి మిత్రంగా ఉండే ఆచరణాత్మక పాఠాన్ని నేర్పుతుందని అన్నారు. ఉత్తమమైన మట్టి గణపతులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయ సేవల క్లినిక్ ప్రారంభం



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 26(జనంసాక్షి):** హనుమకొండ వడ్డేపల్లి లోని సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ లో న్యాయ సేవల క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ఈ న్యాయ సేవల క్లినిక్ లను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాలలో ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ వర్చువల్ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తి కే. లక్ష్మణ్ వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభి రామారావు వి.బి. నిర్మలా గీతాంబ మరియు వరంగల్, హనుమకొండ జిల్లాల ఇతర న్యాయమూర్తులు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్య శ్రీ, మాజీ సైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలలో ఈ న్యాయ సేవలు క్లినిక్లను సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ న్యాయ సేవలకు క్లినిక్లను రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగపరచుకొని ఎటువంటి హక్కులను కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మాజీ సైనికులు, మాజీ ఉద్యోగులు వారికి ఎదురైన భూతగాదా, కుటుంబ సంబంధిత మరియు ఇతర క్రిమినల్, సివిల్ సంబంధ విషయాలలో ఎటువంటి న్యాయ సహాయం కావాలన్ననూ న్యాయ సేవల క్లినిక్లను సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలాగీతాంబ, డాక్టర్ పట్టాభిరామారావు మాట్లాడుతూ "ఈ న్యాయ సేవల క్లినిక్ లో శిక్షణ పొందిన ప్యానెల్ న్యాయవాది మరియు పారా లీగల్ వాలంటీర్లు ఇందిరా వైశాలి, వై.హనుకాంత్" సేవలను అందిస్తారని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జెడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరణ



**పర్వతగిరి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాల మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా కం దుకూరి నవీన్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ పాఠశాలకు హెడ్మాస్టర్ గా రావడం నా అదృష్టమని ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తల్లిదండ్రులు గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని అన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ పదోన్నతి పై పాఠశాలకు ప్రధానోపాధ్యాయ బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ కు ఉపాధ్యాయ బృందం తరఫున స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ వీ పరశురాములు, కే శ్రీధర్ ఆర్ అశోక్ కుమార్ డాక్టర్ మడత భాస్కర్, పి అనిల్ కుమార్‌డి రవికుమార్ బి.తిరుపతి మొదలగు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్పియర్ పాఠశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**జనగామ ప్రతినిధి,ఆగస్టు 26(జనంసాక్షి):** ఎస్పియర్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థులందరితో వినాయక చిత్రలేఖన కార్యక్రమం జరగగా, మధ్యాహ్నం మట్టి గణపతుల తయారీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులందరూ చురుకైన భాగస్వామ్యంతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కీర్తి వీరేందర్ , ప్రధానోపాధ్యాయులు చిరువెళ్ళ ప్రభాకర్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొత్తం 600 మట్టి గణపతుల విగ్రహాలను తయారు చేసి తమ ఇళ్లకు తీసుకెళ్లారు. రేపు జరిగే వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో వాటిని పూజించనున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం



**రాయపర్తి,ఆగస్టు 26(జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో వున్న పలు సమస్యలు పరిష్కారం చెయ్యాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్ రెడ్డి హాజర య్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని,మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు అందించాలని అన్నారు.రైతులకు ఇబ్బందిగా మారిన సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాను అప్డేట్ చేయాలని,గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని,గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారం చెయ్యాలని,మురుగుకాలువల నిర్మాణం చేపట్టి పారిశుధ్యం పై స్థానిక సిబ్బంది శ్రద్ధ వహించాలని,ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్,జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్,మందపురి రాజు,యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు,మునావతు బద్రు నాయక్ ,యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్, బిజెపి మండల నాయకులు మెరుగు శీను,బండారి దినేష్,సోడియ సురేష్,మునావతు సంతోష్,నేతవత్ నరేష్ యువ మోర్చా నాయకులు రాసాల రాకేష్,జక్కుల సందీప్ సంతోష్, భాస్కర్,సిద్దు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- మండల ప్రత్యేక అధికారి రాంపతి




**ఏటూరునాగారం, ఆగస్టు 26(జనంసాక్షి):** ఈ నెల 27 నుంచి నాలుగో తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. పోలీస్ శాఖ తో పాటు రెవెన్యూ మత్స్య శాఖ ఇరిగేషన్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక క్రేన్లను ఏర్పాటు చేసి సెప్టెంబర్ 05వ తేదిన ముళ్లకట్ట గోదావరి నది వద్ద ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఎవరు కూడా అల్లర్లకు పాల్పడవద్దని సమన్వయంతో శాంతియుతంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారులు, ఏఈ అశోక్, గ్రామ పెద్దలు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, అల్వాల శ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్, కత్తెర శ్రీనివాస్, బందారు లక్ష్మణ్, మండలంలోని కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మేయర్

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 26(జనంసాక్షి):** వినాయక చవితిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో చేసే ప్రతి కార్యం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. వినాయక చవితి పండుగను ప్రజలంతా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# గోదావరిలో దూకి వృద్ధుడి ఆత్మహత్య



**కాళేశ్వరం , ఆగస్టు 27 ,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహదేవ్పూ ర్ కి చెందిన మందిగ బాపు అనే 75 సంవత్సరాల వ్యక్తి తన మానసిక కారణాలవల్ల ఆత్మహత్య యత్నం కొరకు కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన పై నుండి గోదావరి నదిలో దూకడంతో గోదావరి నదిలో ప్రవాహము ఎక్కువ రావడంతో గల్లంతు కావడం జరిగింది. మడ బాపు గోదావరి నదిలో గల్లంతు అయిన ఫిర్యాదు మేరకు కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఇట్టి మడ బాబు గురించి సమాచారం ఎవరికి తెలిసిన కాళేశ్వరం పోలీసు వారికి తెలియజేయవలసిందిగా ఒక ప్రకటనలో ఎస్సై తెలిపారు.

# రాష్ట్రంలోయూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం!

**డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్**



**మరిపెడ ఆగస్టు 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం రైతులకు యూరియా సరఫరా చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్య నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు బిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహి స్తున్న ధర్నా లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ , రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని అన్నారు. మండలంలోని రైతులకు రెండు పంట లకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును ఆదుకున్నారనీ. రైతులు పది ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులకు వచ్చిందన్నారు. రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారనీ అన్నారు. ఈ ధర్నాలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు డి ఎస్ రవిచంద్ర ,కుడితి మహేందర్ రెడ్డి ,గుగులోతు వెంకన్న నాయక్ , గుగులోతు రాంబాబు నాయక్,తేజావత్ రవీందర్ నాయక్, బాల్ని మాణిక్యం,గాదె అశోక్ రెడ్డి ,నామ సైదులు,వల్లూరి చెన్నారెడ్డి, డి ఎస్ రాంసింగ్,బంటు ఉపేందర్ ,దుండి మురళి , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ



**చెన్నారావుపేట, ఆగస్టు 26 (జనం సాక్షి):** ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదికలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎఫ్ఎల్ సి కోఆర్డినేటర్ భాస్కరచారిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరు చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నల్లగుంటలో రైతులకు యూరియా కష్టాలు

వచ్చిన యూరియా దళారులపాలు కావడం జరిగిందని భారీ మొత్తంలో పెద్ద రైతులు తీసుకోవడం జరిగిందని రైతులు తెలియజేశారు.

**సరిపడా యూరియా వస్తుంది : వెంకటాపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి శైలజ**

గ్రామ రైతులకు అందరికీ సరిపడా యూరియా వస్తుందని తెలియజేశారు. తొందర పడాల్సిన అవసరం లేదు.ప్రతి ఒక రైతుకు సరిపడా యూరియా వస్తుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతానికి ఇరవై టన్నుల యూరియా వచ్చింది మళ్ళీ రెండు రోజులకు మళ్ళీ ఇరవై టన్నుల యూరియా వస్తుందని రైతులకు తెలియజేశారు.

# విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన



**నస్పూర్ (జనంసాక్షి):** ఆర్కే 5 బంగ్లా ఏరియా లోని సింగరేణి పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు ర్యాగింగ్ గురించి అవగాహన కల్పించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి పోము అని విద్యార్థిని,విద్యార్థులతో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం ,టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన స్థలాల పరిశీలన

**లక్షెట్టిపేటఆగస్టు 26 (జనంసాక్షి) :** లక్షెట్టిపేట గణేష్ నవరాత్రుల సందర్భంగా గణేష్ నిమార్జన స్థలాలైన గోదావరి పరిసరాలను లక్షెట్టిపేట సిఐ రమణ మూర్తి మున్సిపల్ అధికారులు, ఎస్సై లతో కలిసి పరిశీలించారు. గోదావరిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు సిఐ ఇవ్వడం జరిగింది. సిఐ వెంట మున్సిపల్ మేనేజర్ కల్లేడ రాజశేఖర్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్, దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్ ఉన్నారు.

# వీసం భరత్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కెటిఆర్

**గణపురం,ఆగస్టు 26( జనం సాక్షి ):** హైదరాబాద్ బంజారాహిల్స్ లొని తెలంగాణ భవన్ కార్యలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి కి జన్మదినం సందర్భంగా మన ప్రియతమ నాయకులుబిఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్యాదపూర్వకంగా కలిసిన భరత్ రెడ్డి కి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కెటిఆర్.



# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్.**



**గూడూరు,ఆగస్టు26(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులు 6000వేలు, వృద్ధులు, వితంతువులు,గీత కార్మికులు,ఒంటరి మహిళలకు 4000 పింఛన్ అమలు చేస్తామని చెప్పి,ఇప్పటి వరకు అమలు చేయలేదని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు. మంగళవారం గూడూరు మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో వికలాంగుల మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 2సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు హామీలను అమలు చేయలేదని,గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, వికలాంగుల మానసిక ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోని, వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9 ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో వికలాంగుల మహాగర్జన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, ఆ భారీ బహిరంగ సభకు గూడూరు మండలంలోని వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు,ఒంటరి మహిళలు,చేయూత పింఛన్,దారులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని అన్నారు.ఈ సమావేశంలో మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు బుడిగే శ్రీరాములు,వికలాంగుల మండల మహిళా అధ్యక్షురాలు కాంపాటీ కళావతి,మండల కార్యదర్శి ఒరే పద్మ,ఎల్లయ్య,సమ్మక్క, రామచంద్రు, బుచ్చయ్య, చృకు, నాగమ్మ,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాటారం పిఎసిఎస్ యూరియా అమ్మకంపై టిఆర్ఎస్ ఆరోపణలు



**కాటారం ఆగస్టు 26 (జనం సాక్షి ) :** కాటారం మండల కేంద్రం కాటారంలో బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రామిల్ల రాజబాపు మాట్లాడుతూ, కాటారం పిఏసిఎస్ నందు ఓ అధికారి తనకు నచ్చిన వారికి నచ్చిన విధంగా సామాన్య బీద రైతులకు నిత్యం యూరియా అవసరమున్న కూడా 5, 6 ఎకరాలు ఉన్నవారికి సైతం ఒకటి రెండు యూరియ బస్తాలే ఇప్పిస్తూ, పేదవారికి ఇవ్వకుండా బస్తాలను అధికారంలో ఉన్నవారికి, కొందరికి అయితే 2,3 ఎకరాలు కూడా లేని వాళ్ళ పేరు మీద కూడా, తనకు నచ్చిన వారికి, ఎన్ని కావాలంటే అన్ని, మరికొందరికి అయితే కొందరికైతే తంబు పనిచేస్త లేదని, అనధికారికంగా తనకు ఇష్టం వచ్చినట్లు డిజిటల్ మీటర్ పనిచేస్తలేదని ఎలాంటి రికార్డు కూడా చేయకుండా, వారి ఆటోలలో యూరియా బస్తాలు వేయించి పంపించడం ఆధికారికే చెల్లుతుంది, ఇవన్నీ సాయంత్రం ఏడు దాటిన తర్వాత జరిగే తతంగాలని, ఆయన ఆరోపించారు. జిల్లా డిసిఓ గారిని చరవాణిలో వివరణ కోరగా, పిఏసిఎస్ కాటారంపై విచారణ చేపిస్తామని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని బదులిచ్చారని, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రామిల్ల రాజబాపు పాత్రికేయులకు తెలియపరిచినారు.

# లారీ డ్రైవర్ పై కేసు నమోదు

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**



**మహబూబాబాద్ ఆగస్టు 26(జనం సాక్షి):** అతి వేగంగా వాహనం నడిపి స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ డ్రైవర్ పై మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి కేసు నమోదు చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు బాబు జగ్జీవన్ రావ్ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా మహబూబాబాద్ నుండి బయ్యారం వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి స్కూల్ బస్సును వెనుకభాగంలో ఢీకొట్టగా, ఈ ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో 35 మంది పిల్లలు ఉన్నారనీ, ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదనీ, స్కూల్ బస్సు డ్రైవర్ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# అడిషనల్ కలెక్టర్ బెంష లోమ్ ని సన్మానించిన బెలిదే వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 26 ( జనం సాక్షి ) :** జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి బెంష లోమ్ ని కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడిషనల్ కలెక్టర్ బెంష లోమ్ కి పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు 10,720 మెట్రిక్ టన్నుల యూరియా

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్**



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 26(జనంసాక్షి) :** ఈ వానకాలం సీజన్ కు గాను ములుగు జిల్లాకు 10 వేల720 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. గత సంవత్సరము ఈ సమయానికి ములుగు జిల్లాలో 10 వేల 20 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయటం జరిగిందని, ఈ సంవత్సరము 10 వేల 720 మెట్రిక్ టన్ను సరఫరా చేయటం జరిగిందని మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ములుగు జిల్లాకి 27వ తారీకు నాడు 500 మెట్రిక్ టన్నులు, 31వ తారీకు నాడు మరొక 500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడుతుందని అన్నారు. సెప్టెంబర్ మాసానికి కావలసినటువంటి 4,000 మెట్రిక్ టన్నుల యూరియా ములుగు జిల్లాలో రైతు సోదరులకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేశామని, రైతు సోదరులకు ఎవరూ కూడా యూరియాకు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.